# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

శనివారం / 23.03.2024 https://telanganaveena.com/ epaper.telanganaveena.com


# ఎమ్మెల్సీ కవిత కస్టడీ పొడిగింపు




**తెలంగాణ వీణ , జాతీయం** : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయగా రౌస్ ఎవెన్యూ కోర్టు 7 రోజుల కస్టడీ విధించగా.. అది నేటితో ముగిసిపోయింది. ఈ క్రమంలో.. ఆమెను మళ్లీ కోర్టు ఎదుట హాజరు పరిచారు ఈడీ అధికారులు. ఈ క్రమంలో.. కవితను మరో ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని న్యాయస్థానాన్ని ఈడీ అధికారులు కోరింది. అయితే.. కవిత నుంచి ఇంకా కొంత సమాచారం రాబట్టాల్సి ఉందని.. మిగతా నిందితులతో కలిపి విచారించాలని ఈడీ కోరింది. ఈడీ వాదనలు విన్న రౌస్ ఎవెన్యూ కోర్టు.. కవితను మరో మూడు రోజుల కస్టడీకి అనుమతించింది. అయితే.. విచారణకు కవిత సహకరించలేదని.. న్యాయస్థానానికి ఈడీ తెలిపింది. ఆమె కుటుంబ సభ్యుల వివరాలను వెల్లడించటంలేదన్నారు. కవిత ఫోన్‌లోని డేటాను కూడా విశ్లేషించామని.. కానీ చాలా డేటాను తొలిగించారని వివరించారు. కవిత మేనల్లుడికి సంబంధించిన వ్యాపార వివరాలు కూడా అడిగామన్నారు. సోదాల్లో కవిత మేనల్లుడి ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అయితే.. తాను మాత్రం ఏమీ తెలియదని సమాధానమిస్తున్నట్టు చెప్పారు. సౌత్ గ్రూప్‌కు 100 కోట్ల రూపాయల ముడుపులు అందాయని కోర్టుకు ఈడీ తెలిపింది. లిక్కర్ కేసులో రూ. కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ అధికారులు ఆరోపించారు. సమీర్ మహేంద్రాతో కలిపి కవితను ప్రశ్నించాలని కోర్టుకు తెలిపారు. కవిత మేనల్లుడికి సమీర్ మహేంద్రా నుంచి ముడుపులు అందిన తీరుపై సమాచారం తీసుకోవాల్సి ఉందని కోర్టుకు ఈడీ అధికారులు తెలిపారు.ఇదిలా ఉంటే.. ఈడీ కస్టడీలో ఉన్న కవితను బ్యాంక్ స్టేట్ మెంట్లు, ఐటీ పత్రాలు అడుగుతున్నారని కవిత తరపు న్యాయవాది తెలిపారు. కస్టడీలో ఉండగా.. ఈడీ అధికారులు అడిగిన పత్రాలు ఎలా తీసుకురాగలరని ప్రశ్నించారు. అయితే.. ఈడీ వాదనలతో ఏకీభవించిన కోర్టు.. కవితకు మరో మూడు రోజుల పాటు కస్టడీని పొడిగిస్తూ తీర్పునిచ్చింది.

**కవిత బెయిల్ పిటిషన్..**

మరోవైపు.. తనకు బెయిల్ ఇవ్వాలని సెషన్స్ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. కాగా.. బెయిల్ పిటిషన్‌ను ఈడీ వ్యతిరేకించింది. ప్రస్తుతం బెయిల్‌కు విచారణ అర్హత లేదని ఈడీ వాదించింది. పిటిషన్‌పై ఈడీకి నోటీసులు ఇవ్వాలని కవిత తరపు న్యాయవాది కోరారు. దీంతో.. కవిత పిటిషన్ విచారణకు కోర్టు స్వీకరించింది. 26వ తేదీన కవిత బెయిల్ పిటిషన్‌పై విచారించనుంది.

**కోర్టులో కవిత రియాక్షన్ ఇదే..**

తనది అక్షరాల అక్రమ అరెస్టేనని కోర్టు ప్రాంగణంలో కవిత చెప్పుకొచ్చారు. ఏడాది కిందట అడిగిన విషయాలనే మళ్లీ అడిగారని చెప్పుకొచ్చారు. ఈ అరెస్ట్‌పై తాను న్యాయ పోరాటం చేస్తానని ప్రకటించారు. ఇది పక్కా రాజకీయ దురుద్దేశంతో పెట్టిన తప్పుడు కేసని కవిత అభిప్రాయపడ్డారు.

**కవిత మరో పిటిషన్..**

తమ ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పీఎంఎల్ఏ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. తనకు హైబీపీ ఉందని.. మందులు వాడుతున్నప్పటికీ కంట్రోల్ కావట్లేదన్నారు. ఈడీ అధికారులు వైద్య పరీక్షలు రిపోర్టులు ఇవ్వటం లేదని పిటిషన్‌లో తెలిపారు. ఎప్పటికప్పుడు రిపోర్టులు ఇచ్చేలా ఈడీకి ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. మెడికల్ రికార్డ్స్ రిపోర్ట్స్ అందించాలంటూ ఎమ్మెల్సీ న్యాయస్థానాన్ని కవిత కోరారు.

# జర మా వైపు చూడండి సీఎం సారూ.. వీహెచ్ ఆవేదన



**తెలంగాణ వీణ , హైదరాబాద్** : మాపై వున్నా కేసులు తీసేయండి ఎన్ని రోజులు తిరగాలి కోర్టుల చుట్టూ అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ హనుమంతరావు అన్నారు. జరుతున్న పరిణామలా మీద ఆవేదన వ్యక్తం చేయాలనీ చాలా సార్లు సీఎంకు విన్నవించికోవాలని చూసానని అన్నారు. మేము ఎక్కడికి వెళ్లిన ఏం చేసిన మా పైన బీఆర్ఎస్ నాయకులు కేసులు పెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ పీడ పోయిందన్న సీఎం ఇప్పుడు ఏం మాట్లాడుతలేదని ఆవేదన వ్యక్తం చేసారు. మేము కలిసి చెప్దామంటే టైమ్ ఇస్తలేరని కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పెద్ద లీడర్.. నాలుగేండ్లలో ముఖ్య మంత్రి అయింది ఒక్కడివే అన్నారు. ఇరవై ఏండ్లు ఉన్నా ఒకరు ముఖ్య మంత్రి కాలేదు.. పార్టీ బలోపేతం చేసి అసంబ్లీ ఎన్నికల్లో గెలుపించావన్నారు.కార్యకర్తలు, బాధపడుతున్నారు అది గమనించగలరు అని విన్నవించుకున్నారు. బీఆర్ఎస్ వద్దని కాంగ్రెస్ గెలుపించారన్నారు. మళ్ళీ ఇక్కడ ఉన్నా వాళ్లకు న్యాయం చేయకుండా మనపై కేసులు పెట్టినవాళ్లకు న్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భువనగిరి సీటు రాజగోపాల్ రెడ్డి సతీమణికి కావాలనుకున్నారు కానీ బీసీ బిడ్డ కి ఇవ్వాలి అని నిర్ణయం తీసుకున్నారు అలా ఉండాలన్నారు. బయట పైసలు సంపాదించినోళ్లు మనదాంట్లకు వస్తున్నారు ఎందుకో అర్థం చేసుకోండి అంటూ తెలిపారు. ఒక్క సైడ్ వినకు రెండు సైడ్స్ విను సీఎం అన్నారు. అందరికి న్యాయం జరగాలన్నారు. నేను మీకు వ్యతిరేకం కాదు ఎవ్వరికి అన్యాయం జరగొద్దనేది నా ఆవేదన అన్నారు వీహెచ్.. మాపై వున్నా కేసులు తీసేయండి ఎన్ని రోజులు కోర్టుల చుట్టూ తిరగాలని, నువ్వు వాళ్ళ దగ్గరికి వెళ్లి ఆహ్వానించడం కరెక్ట్ కాదన్నారు.

# తెలంగాణలో ఆ రోజున సెలవు..




**తెలంగాణ వీణ , హైదరాబాద్** : తెలంగాణలో లోక్ సభ స్థానాలతో పాటు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నిక వేళ.. ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మే 13న సోమవారం పోలింగ్ జరగనుండగా.. వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలు కల్పిస్తూ.. ఆ రోజును వేతనంతో కూడిన సెలవుగా తెలంగాణ కార్మికశాఖ ప్రకటించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం, తెలంగాణ కర్మాగారాలు, దుకాణాలు, సముదాయాల చట్టాల కింద సెలవు ప్రకటిస్తున్నట్లు కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కౌముదిని ఉత్తర్వులు జారీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. కాగా.. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అయితే.. నామినేషన్ల దాఖలుకు ఏప్రిల్ 25వ తేదీ వరకు అవకాశం కల్పించగా... ఏప్రిల్ 26వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అయితే.. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 29వ తేదీ చివరి తేదీగా ప్రకటించారు. ఇక.. తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు.. మే 13న పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4వ తేదీ ఫలితాలు వెలువడనున్నాయి. మరోవైపు.. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ పాటు ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకటించారు. ఎన్నికల కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత కూడా ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఈ ఎన్నికల కోసం లక్షా 80 వేల సిబ్బంది అవసరమని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బందికి పూర్తిగా ట్రైనింగ్ ఇచ్చామన్నారు. రాష్ట్రంలో 90 వేల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత 8,58,491 ఓట్లు తొలగించామన్నారు. రాష్ట్రంలో 3 కోట్ల 30 లక్షల ఓటర్లు ఉంటే.. 8 లక్షల కొత్త యువ ఓటర్లు ఉన్నట్టు పేర్కొన్నారు.

# ఓటీటీని షేక్ చేస్తున్న హనుమాన్..



**తెలంగాణ వీణ , సినిమా** : థియేటర్స్ లో బ్లాక్ బస్టర్ గా నిలిచిన హనుమన్ డిజిటల్ స్క్రీన్ పై కూడా భారీ విజయాన్ని సాధిస్తోంది. చాలా రోజుల తర్వాత ఈ సినిమా తెలుగు వెర్షన్ ఇటీవల సైలెంట్ గా జీ5లో విడుదలై ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురి చేసింది. ఓటీటీలోకి వచ్చిన ఈ సినిమా మంచి వ్యూస్ సాధించింది. తేజ సజ్జా కథానాయకుడిగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో 'హనుమన్' తెరకెక్కింది. తాజా అప్డేట్ ప్రకారం హనుమాన్ 5 రోజుల్లో 207 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను నమోదు చేసింది. ఈ సూపర్ హీరో చిత్రం డిజిటల్ స్పేస్ లో మరిన్ని రికార్డులను బద్దలు కొడుతుందని భావిస్తున్నారు.అమృతా అయ్యర్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్, వినయ్ రాయ్, గెటప్ శ్రీను, సముద్రఖని, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషించారు. ప్రైమ్ షో ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై నిరంజన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. గౌరా హరి, అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ బాణీలు సమకూర్చారు.ఈ ఏడాది సంక్రాంతి బరిలో అనేక సినిమాలు విడుదలయ్యాయి. కానీ ప్రేక్షకులు మాత్రం ఈ హనుమాన్ మూవీకి పట్టం కట్టారు. థియేటర్ సూపర్ హిట్ అయిన ఈ మూవీ.. ఓటీటీలోనూ అంతకంటే మించి హిట్ అయ్యింది.అయితే సినిమా సీక్వెల్ కూడా త్వరలో తెరకెక్కబోతోంది. అయితే జైహనుమాన్ మూవీలో ఎవరు ప్రధాన పాత్రలో నటిస్తారు? అనేది ఆసక్తిగా మారింది. ఈ మూవీలో స్టార్ హీరోలు నటిస్తారనే టాక్ వినిపించింది.

# వచ్చే ఎన్నికల్లో 160 సీట్లు పక్కా..



**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో** : వచ్చే ఎన్నికలో ఏపీలో టీడీపీ, బీజేపీ, ఎన్డీయే కూటమికి ఎన్ని సీట్లు వస్తాయో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు జోస్యం చెప్పారు. అంతేకాదు కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి ఎన్ని సీట్లు వస్తాయనేదానిపైనా తన అంచనా చెప్పారు. అభ్యర్థుల ఎంపికలో జోరుమీదున్న చంద్రబాబు ఇప్పటి వరకూ 139 అసెంబ్లీ, 13 ఎంపీ స్థానాలకు టీడీపీ తరుఫున అభ్యర్థులను ప్రకటించారు. ఇక వారందరితో కలిసి విజయవాడలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ ప్రత్యేక వర్క్ షాప్‌కు హాజరైన చంద్రబాబు.. టికెట్లు సంపాదించుకున్న పార్టీ నేతలకు ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన, బీజేపీ నేతలు కూడా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన చంద్రబాబు.. వచ్చే ఎన్నికల్లో ఏపీలో ఎన్డీయే కూటమికి 160 ఎమ్మెల్యే సీట్లు పక్కా అని అన్నారు. 160 అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి విజయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో ఎన్డీయే కూటమి మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న చంద్రబాబు.. 400 సీట్లకు పైగా కూటమి గెలుస్తుందని అంచనా వేశారు. కడప ఎంపీ సీటును కూడా ఈసారి కూటమి గెలుస్తుందని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా అందరూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు.మరోవైపు కూటమి పొత్తుల్లో భాగంగా 31 మందికి సీట్లు ఇవ్వలేకపోయామని చంద్రబాబు అన్నారు. పార్టీ కోసం వాళ్లు చేసిన త్యాగం ఎప్పటికీ మరిచిపోనన్న టీడీపీ చీఫ్.. సీట్లు రాని అభ్యర్థుల మంచీచెడ్డలు పార్టీ చూసుకుంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వారికి అవకాశం కల్పిస్తామన్నారు. అభ్యర్థుల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకున్నామన్న చంద్రబాబు.. నిలబెట్టిన ప్రతి అభ్యర్థి గెలవాలనేదే తమ ఉద్దేశమని చెప్పుకొచ్చారు. టికెట్ రాని నేతలు నిరుత్సాహపడవద్దని.. పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.మరోవైపు ఏపీ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా బరిలోకి దిగుతున్నాయి. టీడీపీ 144 ఎమ్మెల్యే, 17 ఎంపీ సీట్లలో.. బీజేపీ 10 ఎమ్మెల్యే, 6 ఎంపీ సీట్లలో పోటీ చేస్తున్నాయి. ఇక జనసేన విషయానికి వస్తే 21 శాసనసభ, 2 లోక్‌సభ స్థానాల్లో పవన్ పార్టీ బరిలోకి దిగుతుంది.